Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సోమవారం 10 మార్చి 2025 సంపుటి :2 సంచిక: 166 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




● వికెట్ల తేడాతో ఇండియా విన్

2

● 252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన

● రాణించిన హిట్ మ్యాన్...

కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్

## సిరియాలో మళ్లీ చెలరేగిన హింస..

### 1000 మందికిపైగా మృతి..!

తెలంగాణ వీణ

సిరియా లో మళ్లీ హింస చెలరేగింది. సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మద్దతుదారుల తిరుగుబాటుతో స్థానికంగా మరోసారి హింస చోటుచేసుకుంది. భద్రతా దళాలు , అసద్ సపోర్టర్స్ మధ్య జరిగిన ఘర్షణల్లో వెయ్యి మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సిరియా అంతర్యుద్ధం మొదలైన తర్వాత అత్యంత ఘోరమైన ఘటనగా ఈ హింసను పేర్కొంటున్నారు.



మిగతా 2 లో

తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే

# ఎవరూ రావడంలేదు

### నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ

### ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

### కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కులగణనతో బీసీలకు న్యాయం చేయాలన్నది రాహుల్ గాంధీ ఆశయం అని, తెలంగాణ వ్యాప్తంగా పకడ్బందీగా కులగణన చేశామని స్పష్టం చేశారు. కులగణన నచ్చనివారే సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణనలో తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ రావడంలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర అని వెల్లడించారు. ఉద్యమం కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. నీడ లేని వాళ్లకు తన ఇల్లు ఇచ్చారని వివరించారు. అలాంటి మహనీయుడిని, తెలంగాణ వచ్చాక పట్టించుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం వెళ్లలేదని పరోక్షంగా కేసీఆర్ పై విమర్శలు చేశారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు. తమ ప్రభుత్వంలో రైతులతో పాటు నేతన్నలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల్లోని స్త్రీలకు రెండు చీరల చొప్పు ఇస్తామని వెల్లడించారు. నేతన్నలకు రూ.1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## ఆ గంగా నదిలో ఎవరు స్నానం చేస్తారు?..

### నది పరిశుభ్రతను ప్రశ్నించిన రాజ్ ఠాక్రే

ముంబై: తెలంగాణ వీణ

మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధినేత రాజ్ ఠాక్రే గంగా నది పరిశుభ్రత, నీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేశారు. కలుషిత గంగా నదిలో ఎవరు స్నానం చేస్తారు? అని ప్రశ్నించారు. తాను మాత్రం ఆ నదిలో పవిత్ర స్నానం చేయబోనని అన్నారు. మూఢనమ్మకాల నుంచి బయటకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మార్చి 8న పార్టీ 19వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాజ్ ఠాక్రే మాట్లాడారు. పార్టీ నేత బాల నందగావ్కర్ ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహా కుంభమేళా నుంచి పవిత్ర గంగా జలాన్ని తెచ్చారని తెలిపారు. అయితే ఆ నీటిని తాగేందుకు తాను నిరాకరించినట్లు చెప్పారు. 'కరోనా కారణంగా ప్రజలు రెండేళ్ల పాటు మాస్కులు ధరించారు.

## మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ

# అబద్ధాలే





### పరేడ్ గ్రౌండ్ సాక్షిగా రేవంత్ అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు

### మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు ఇచ్చి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

### సీఎం, డిప్యూటీ సీఎం గోబెల్స్ ప్రచారంలో ఆరితేరిపోయారని విమర్శలు

మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని, కాంగ్రెస్ ప్రచారం అంతా బోగస్, డొల్ల అని హరీశ్ రావు విమర్శించారు. నిన్న మీ అబద్ధాలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోయారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు.

## బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి 3500 నాటు కోళ్లు మృతి

నర్సాపూర్ :తెలంగాణ వీణ

బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి నాటు కోళ్లు మృతి చెందాయి. ఈ ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.



మిగతా 2 లో

## తెలంగాణలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్... విజయశాంతికి టికెట్

### తెలంగాణలో ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు

### ఒకటి స్థానం బీఆర్ఎస్ పరం!

### మిగిలిన మూడింటికి నేడు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

### మరో ఎమ్మెల్సీ స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించిన కాంగ్రెస్

తెలంగాణలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. త్వరలో ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కోసం కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తులు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. తాజాగా ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులతో కాంగ్రెస్ అధిష్ఠానం నేడు జాబితా విడుదల చేసింది. ఇందులో నటి, మాజీ ఎంపీ విజయశాంతి పేరు కూడా ఉంది. విజయశాంతితో పాటు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పేర్కొంది. కాగా, ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కనుండగా... నాలుగు కాంగ్రెస్ కు లభించనున్నాయి. ఈ నేపథ్యంలో, ముగ్గురితో జాబితా ప్రకటించిన ఏఐసీసీ... నాలుగో స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 20న పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

# రాహుల్.. మీ రేవంత్ కోవర్టు కాదా?

'గొంగట్లో కూర్చొని భోజనం చేస్తూ వెంట్రుకలు ఏరుకున్నట్టు'.. చుట్టూ కోవర్టులను పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత గుజరాత్‌లో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీస్తున్నాయి. నిజానికి రాహుల్‌గాంధీ గుజరాత్ గడ్డపై ఆ వ్యాఖ్యలెందుకు చేసిండు? ఆ కామెంట్లు ఒక్క గుజరాత్‌కే పరిమితమా? లేక కాంగ్రెస్ పార్టీలో దేశమంతటా బీజేపీ కోవర్టులు, కట్టప్పలున్నారా అనే చర్చ జరుగుతున్నది. జీ-8 గ్రూపు ముందు, తర్వాత నుంచి కాంగ్రెస్ పార్టీలో కోవర్టులకేం కొదవేలేదు. కాకపోతే ఆయన ఓ ఎల్‌వోపీ లీడర్ హోదాలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకింత చర్చకు దారితీస్తున్నాయి.

చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటే ఏం లాభం. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా దశ దిశ కోల్పోయి ఒంటరవుతున్న సందర్భంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ గుజరాత్ గడ్డకెళ్తే గానీ కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నరనే నిజాన్ని తెలుసుకోలేకపోయారట! కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉన్నదన్న రాహుల్ వ్యాఖ్యలపై దేశవ్యాప్త చర్చ జరుగాల్సిందే. గుజరాత్‌లో సగం మందికిపైగా కాంగ్రెస్ నాయకులు బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. అలాంటి వారినందరినీ గేలం వేసి పట్టుకుని మరీ బయటకు పంపేస్తానని రాహుల్ హెచ్చరించారు. అయితే కోవర్టులను అందలమెక్కించి కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నారన్న ఆయన వ్యాఖ్యలను పరిపక్వతలేనివిగా చూడాలి. పార్టీ బాధ్యతలు చేపట్టే ధైర్యం లేక పార్టీని వెంటిలేటర్‌పై నడిపిస్తున్న రాహుల్‌గాంధీ తెలంగాణ సీఎంతో ఎందుకు ఎదం పాటిస్తున్నారో స్పష్టం చేయాల్సి ఉంటుంది. బీజేపీ కోవర్టులు ఒక్క గుజరాత్‌లోనే కాదు.. తెలంగాణలోనూ, అందునా స్వయంగా ఓ సీఎం స్థాయిలో ఉన్నారనే బహిరంగ రహస్యం రాహుల్‌కు తెలియనిది కాదు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేండ్ల తర్వాత అనేక అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసింది.

కనీసం మంత్రిగా అనుభవం లేకపోవడం, రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదం. పాలనలో అనుభవం లేకపోవడంతో హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ఆర్థిక విధ్వంసానికి ఒడిగట్టి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పేరెత్తకుండా చేస్తున్నారు.

ఇక పదేండ్లు ప్రజలకు చేరువైన ప్రజాపథకాలను అటకెక్కించారు. రైతుబంధు ఆపేయడం, రుణమాఫీ సరిగ్గా చేయకపోవడం, విద్యార్థుల ఆకలి చావులు, హాస్టళ్లలో మోగుతున్న విషాహారపు మరణ మృదంగాలు, రైతుల ఆత్మహత్యలు, నేత, గీత కార్మికుల చావులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యానిధి, కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీబంధు.. ఇలా చెప్పుకుంటూ పోతే గతంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతీ పథకాన్ని రద్దు చేసి ఆ పార్టీ, ప్రభుత్వం ప్రజలకు దూరమైంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తున్నారు సరే, మరి కాంగ్రెస్ మార్కు, రేవంత్ మార్కు పథకాలేమైనా కొత్తగా రాష్ట్రంలో పురుడు పోసుకున్నాయా అంటే అదీ లేదు అరకొరగా ఒక్క ఫ్రీ బస్సు తప్ప. ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాలతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చీదరించుకుంటున్నారన్నది బహిరంగ రహస్యం.

ఇక రేవంత్‌రెడ్డి సీఎంగా అలా బాధ్యతలు స్వీకరించగానే ఇలా నేను ఎప్పుడూ ఆర్ఎస్ఎస్ తాలుకూ మనిషిని, ఏబీవీపీలో పనిచేసిన అనుభవం, చంద్రబాబు దగ్గరి శిష్యరికపు పరిచయాలతో మోదీకి, బీజేపీకి క్రమేపీ దగ్గరైన సీఎం రేవంత్ తెలంగాణలో బీజేపీ ఎజెండానే అమలు పరుస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్‌కు, రాహుల్‌గాంధీకి, సీనియర్లకు వ్యతిరేకంగా అనేక చర్యలకు ఒడిగట్టారని పార్టీ వర్గాలే చెప్తుంటాయి. రాహుల్‌గాంధీ నిండు పార్లమెంట్‌లో అదానీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సందర్భంలో అదానీతో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు ఆహ్వానించడం, దావోస్‌లోఆయన పెట్టుబడులు స్వీకరించడం బీజేపీలో, కాంగ్రెస్‌లో ఒకింత చర్చకు దారితీసింది. అంతేకాదు ఓ అడుగు ముందరేసి ఓ పెద్ద భూమి కొనుగోలు ఒప్పందం నిమిత్తం అదానీ స్వయంగా హైదరాబాద్ కొచ్చి సీఎం రేవంత్‌ను కలిసి వెళ్లిన వాస్తవాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫొటోలతో సహా బయటపెట్టారు. అదానీతో రేవంత్ దోస్తానీ అంశంతో రాహుల్‌గాంధీ నొచ్చుకున్నారని ఆ పార్టీ నేతలే చెప్తున్నారు.

రాహుల్‌గాంధీ మొట్టికాయలు వేస్తే తప్ప అదానీ ఇచ్చిన రూ. 100 కోట్ల విరాళం వెనక్కి ఇవ్వలేదు. రాజ్యాంగం చేతపట్టుకొని పార్లమెంట్‌లో రాహుల్ హడావుడి చేస్తుంటే ఇక్కడ రేవంత్ ఆయన అభీష్టానికి వ్యతిరేకంగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువాలు కప్పారు. ఒక దశలో మంత్రివర్గ విస్తరణలో కొత్తగా వచ్చిన వారికి క్యాబినెట్ అవకాశాలు ఇస్తా అంటే సీనియర్లు రాహుల్‌కు చెప్పి అడ్డుకోవాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. ఇక రాహుల్‌కు ప్రీతిపాత్రమైన కులగణన అంశాన్ని కూడా బీజేపీ, మోదీ డైరెక్షన్‌లో సీఎం రేవంత్ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారన్న అపవాదు ఉన్నది. 2014లో అప్పటి సీఎం కేసీఆర్ ఒక్క పిలుపుతో సమగ్ర కుటుంబ సర్వేకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు కదిలొచ్చి వారి వివరాలను 24 గంటల్లో నమోదు చేసుకొని చరిత్ర సృష్టించారు.

కానీ, తెలంగాణలో 55 రోజుల పాటు నిర్వహించిన సమగ్ర సర్వేకు సీఎం పిలుపునివ్వకపోగా ఒక్క సమీక్ష నిర్వహించలేదు. ఫలితంగా ఆ లెక్కలు తప్పుల తడక అని రూఢీ అయి సొంత పార్టీ నేతలే వాటిని చిత్తు కాగితాలుగా పోల్చి కాలబెట్టిన దుస్థితి. ఇది కూడా మోదీ ఎజెండాలో భాగంగా రేవంత్ అమలు చేశారని ఆ పార్టీ ఇంటెలిజెన్స్ సమాచారం. సీఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 38 సార్లు ఢిల్లీకి వెళ్లి నాలుగు సార్లు అధికారికంగా ప్రధాని మోదీని కలిశారు. కేంద్ర మంత్రులందరినీ ఆలింగనం చేసుకున్నా రాష్ట్రానికి పైసా నిధులు తేలేకపోయారు. ఇటీవల ప్రధాని మోదీతో జరిపిన భేటీలో దాదాపు 40 నిమిషాలు ఏకాంతంగా గడిపారని వార్తలొచ్చాయి. ఓ పక్క తెలంగాణలో మండలి ఎన్నికలు హోరాహోరీగా జరుగుతుంటే కరీంనగర్ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి ఓడినా, గెలిచినా ఫర్వాలేదని చెప్పిన తెల్లారే ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ దేనికి సంకేతం? బీజేపీ రెండు స్థానాలు గెలిచేలా పరోక్షంగా ఉపకారం చేయడం ద్వారా సీఎం ఏం చెప్పదలుచుకున్నరు ? రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ జాతీయ పార్టీలేనని, 38 మంది ఎమ్మెల్యేలతో 38 శాతం ఓటింగ్‌తో బలంగా ఉన్న బీఆర్ఎస్ ఇక ఉండదని రేవంత్‌రెడ్డి, బీజేపీ నేతలు పదే పదే ఎందుకు మాట్లాడాల్సి వస్తున్నది? బీజేపీ నేతల కనుసన్నల్లో బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు, అరెస్టులు ఎందుకు చేయాల్సి వస్తున్నదో రాహుల్ తెలుసుకొని మసులుకోవాలి. 2014లోనే రూ.50 లక్షలతో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చేయాలని అడ్డంగా దొరికిన రేవంత్ ఇవాళ ఢిల్లీకి మూటలు పంపితే పంపవచ్చును గాక, ఇటీవల ఎన్నికలకు ఫండింగ్ ఇస్తే ఇవ్వవచ్చు గాక, ఇక్కడ రియల్టర్లను కొట్టి ఢిల్లీ పెద్దలకు ముడుపుల రూపంలో పంపుతున్న ఆయన నైజంపై రాహుల్ ఇప్పటికైనా దృష్టి పెట్టాలి. ఇటీవలే నియమితులైన కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌కు ఇక్కడి అంశాలు అప్పుడే అర్థమై ఉండవచ్చును. అందుకే కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కోవర్టులున్నారన్నది నిజం. కాకపోతే ఏకంగా సీఎంలే కోవర్టులుగా మారితే ఆ పార్టీని దేవుడు కూడా కాపాడలేడు. 'ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడ'న్న నిజాన్ని తెలుసుకొని రాహుల్‌గాంధీ మసులుకోవాలి.

మొదటిపేజీ తరువాయి

## ఎస్ఎల్బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో పురోగతి... మానవ అవశేషాల గుర్తింపు

### గత నెలలో ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఘోర ప్రమాదం
### సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది సిబ్బంది
### కొనసాగుతున్న సహాయక చర్యలు
### కేరళ డాగ్స్ రాకతో రెస్క్యూ ఆపరేషన్ లో పురోగతి

ఎస్ఎల్బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యల్లో నేడు పురోగతి కనిపించింది. టన్నెల్ కూలిపోయిన ప్రదేశం వద్ద మానవ అవశేషాలను గుర్తించారు. సొరంగంలో మరింత లోపలికి వెళ్లేందుకు రెస్క్యూ టీమ్ ప్రయత్నిస్తోంది. అయితే, టన్నెల్ లో ఇరుక్కుపోయిన బోరింగ్ మెషీన్ భాగాలు సహాయక చర్యలకు ప్రతిబంధకంగా మారాయి. దాంతో, గ్యాస్ కట్టర్లతో మెషీన్ భాగాలు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల కేరళ నుంచి ప్రత్యేకంగా హెలికాప్టర్లలో తీసుకువచ్చిన కడావర్ డాగ్స్ టీమ్ మానవ అవశేషాలను గుర్తించడంలో కీలక పాత్ర పోషించింది. కేరళ డాగ్స్ గుర్తించిన ప్రాంతాల్లో సిబ్బంది తవ్వకాలు జరపనున్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా...

రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. ఇవాళ దుబాయ్ లో న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. కోహ్లీ తప్ప మిగతా ప్రధాన బ్యాటర్లందరూ రాణించిన వేళ... 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్ గా నిలిచింది. చివర్లో రవీంద్ర జడేజా విన్నింగ్ షాట్ గా బౌండరీ కొట్టడంతో టీమిండియా ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూం నుంచి మైదానంలోకి పరుగులు తీశారు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఆటను కూడా తక్కువ చేయలేం. ఆ జట్టు సాధించింది 251 పరుగులే అయినప్పటికీ, ఆ స్కోరును కాపాడుకునేందుకు చివరి వరకు పట్టువిడవకుండా పోరాడింది. అయితే, భారత బ్యాట్స్ మెన్ పట్టుదల ముందు కివీస్ ఎత్తుగడలు పనిచేయలేదు. టీమిండియా ఇన్నింగ్స్ చూస్తే... కెప్టెన్ రోహిత్ శర్మ ముందుండి ఇన్నింగ్స్ నడిపించాడు. హిట్ మ్యాన్ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 76 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 31 పరుగులు చేయగా... మాంచి ఫామ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 48 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్ 29, కేఎల్ రాహుల్ 34 (నాటౌట్), జడేజా 9 (నాటౌట్) తలో చేయి వేసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, మైకేల్ బ్రేస్వెల్ 2, కైల్ జేమీసన్ 1, రచిన్ రవీంద్ర 1 వికెట్ తీశారు. కాగా, ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అంతేకాదు, టోర్నీలో ఒక్కసారి కూడా టాస్ గెలవకుండానే ఏకంగా టైటిల్ నెగ్గడం విశేషం.

## సిరియాలో మళ్లీ చెలరేగిన హింస..

మొదటిపేజీ తరువాయి

తాజా ఘర్షణలకు సంబంధించిన వివరాలను బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. అసద్ మద్దతుదారులు తొలుత ప్రభుత్వ భద్రతా దళాలపై దాడులకు పాల్పడ్డారు. దాంతో భద్రతా దళాలు ప్రతిదాడికి దిగాయి. ఇప్పటివరకు ఈ ఘర్షణల్లో వెయ్యి మందికిపైగా మృతిచెందారు. వారిలో 745 మంది సాధారణ పౌరులు కాగా.. మరో 125 మంది భద్రతా సిబ్బంది, 148 మంది అసద్ మద్దతుదారులు ఉన్నారు.తిరుగుబాటుదారులు ఇటీవల మెరుపు వేగంతో సిరియా ను ఆక్రమించారు. దాంతో అసద్ తన కుటుంబంతో సహా రష్యాకు పారిపోయారు. రెబల్స్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ గురువారం అసద్ మద్దతుదారులు జబ్లే నగరంలో భద్రతా దళాలపై దాడిచేసి చంపారు. దాంతో అసద్ సపోర్టర్లు అధికంగా ఉండే ప్రాంతాల్లోకి ప్రవేశించిన ప్రభుత్వ దళాలు పెద్ద ఎత్తున ప్రతీకార దాడులకు పాల్పడుతున్నాయి. ఈ క్రమంలో వారి ఇళ్లకు నిప్పంటిచడంతో ఘర్షణలు పెద్దవయ్యాయి.బనియాస్ పట్టణంలో జరిగిన ఘర్షణల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలు వీధుల్లో, ఇళ్లలో పడి ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. వాటిని తీసుకునేందుకు కూడా ఎవ్వరూ సాహసం చేయడం లేదని తెలిపారు.

## బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి 3500 నాటు కోళ్లు మృతి

మొదటిపేజీ తరువాయి

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాటుకోళ్ల వ్యాపారి పాత్‌లోత్ ప్రసాద్ 3500 నాటుకోళ్లను పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. బాయిలర్ కోళ్లనే కాకుండా నాటు కోళ్లను కూడా పెంచుతూ ఉపాధి పొందుతున్నాడు. ప్రసాద్ ఫామ్ పక్కనే గల బాయిలర్ ఫామ్‌లో బర్డ్ ఫ్లూ సోకడంతో అన్ని కోళ్లు మృతి చెందాయని, ఆ కోళ్ల ఫామ్‌కు కొద్ది దూరంలోనే తన నాటు కోళ్ల ఫామ్ ఉందని అందులో 3500 నాటు కోళ్లను పెంచుతుండగా బాయిలర్ కోళ్లకు వ్యాపించిన బర్డ్ ఫ్లూ తన నాటు కోళ్లకు కూడా వ్యాపించడంతో అన్ని మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు.నాటు కోళ్ల పిల్లల పెంపకానికి 8 లక్షల వరకు వెచ్చించానని అవి చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయానంటూ లబోదిపోమంటున్నాడు. బోర్లు సైతం వేయించానని, తన నాటు కోళ్ల ఫామ్ వద్ద పుష్కలంగా నీళ్లు, దాన ఉన్నాయని ఇంతకుముందు 5 సార్లు నాటు కోళ్లను పెంచి విక్రయించానని, ఎప్పుదు ఇలా జరగలేదని, కేవలం బర్డ్ ఫ్లూ వాళ్లనే తన నాటు కోళ్లు చనిపోయాయి అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరాడు.

## ఆ గంగా నదిలో ఎవరు స్నానం చేస్తారు?..

మొదటిపేజీ తరువాయి

వారు ఇప్పుడు అక్కడికి వెళ్లి స్నానం చేస్తున్నారు. ఆ గంగలో ఎవరు పవిత్ర స్నానం చేస్తారు?' అని ప్రశ్నించారు.కాగా, విశ్వాసానికి కూడా కొంత అర్థం ఉండాలని రాజ్ ఠాక్రే అన్నారు. 'దేశంలోని ఏ నది కూడా శుభ్రంగా లేదు. అయినా మనం తల్లి అని పిలుస్తాం. విదేశాల్లో నదిని తల్లి అని పిలువరు. కానీ అది పూర్తి శుభ్రంగా ఉంటుంది. మన నదులన్నీ కలుషితమయ్యాయి. ఎవరో ఒకరు అందులో స్నానం చేస్తారు లేదా బట్టలు ఉతుకుతారు' అని విమర్శించారు.మరోవైపు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కాలం నుంచి గంగా నదిని శుభ్రపరుస్తామన్న మాటలు తాను వింటున్నానని రాజ్ ఠాక్రే ఎద్దేవా చేశారు. అయితే దురదృష్టవశాత్తు అది జరుగడం లేదని విమర్శించారు. 'ఈ విశ్వాసం, మూఢనమ్మకాల నుంచి ప్రజలు బయటకు రావాలి. తమ తెలివిని సరిగ్గా ఉపయోగించాలి' అని అన్నారు.

## బిజెపికి ఓటేసినందుకు కృతజ్ఞతలు రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్

**తెలంగాణ వీణ వలిగొండ మండలం మార్చి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల , పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నాయకులకు నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట మండలం జేత్రం తండ గ్రామ పరిధిలోని రేద్య తండ %ఉ% హనుమంతు తండ నూతన దేవాలయం లో శ్రీశ్రీశ్రీ మెరామ %ఉ% శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట్ శ్రీనివాస్,ఓబీసీ సెల్ ఆంజనేయులు,ఎస్సీ సెల్ స్టాలిన్ నర్సింలు,ఎస్టీ సెల్ ఫకీర్ నాయక్,ట్రెజరర్ బాల్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,సోలిపేట ప్రసాద్ రెడ్డి, మద్దూరి రాజు, భాబ్య నాయక్, రతన్ నాయక్,వాసు నాయక్, రాజేందర్ నాయక్, తండ ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు





## పద్మశాలి మహాసభ కు తరలిన మహిళలు

**తెలంగాణా వీణా హైదరాబాద్**

నాంపల్లి లో జరిగిన 17వ అఖిల భారత పద్మశాలి మహా సభ కు బౌద్ధ నగర్ లోని మార్కండేయ దేవాలయం నుంచి 2బస్సు లలో పద్మశాలి మహిళలు నాయకులు తరలి వెళ్లారు. 33జిల్లాల నుండీ పెద్ద ఎత్తున తరలి వచ్చిన మహా సభకు పోచంపల్లి, గద్వాల, ఆలేరు, జనగాం పుట్టపాక చేనేత సహకార సంఘాలు పాల్గొన్నాయని వారసి గూడ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్ తెలిపారు. జనాభా దమాషా ప్రకారం పద్మశాలీయులకు రావాల్సిన వాటా తో పాటు ఐదు శాసనసభ్యుల ను, 5,ఎం పి లను 2ఎం ఎల్ ఏ సీట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా సంఘం అధ్యక్షురాలు జయమ్మ, గీత లు మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నిక ల్లో పది కార్పొరేటర్ లకు అవకాశం ఇవ్వాలని, సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి 2ఏరియా ల నుండీ పోటీ కి దిగడం ఖాయమన్నారు. 17వ అఖిల భారత పద్మశాలి సంఘం సంయుక్తంగా 33జిల్లాల నుండీ పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. అంతకు ముందు మార్కండేయ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై పద్మశాలి, జై మార్కండేయ అంటూ నినాదాలు చేస్తూ ముఖ్య మంత్రి సభకు వెళ్లారు. మహిళా నాయకులు జయ పాడిన డాక్రా సంగమా పాట ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమం లో మహిళా సంఘం నాయకులు సుజాత. గోపిక, జయ, బాబు రావు, మంద మురళి, సుమలత, వంగరి సునీత, వెంకట స్వామి, గీత నరేందర్, చంద్ర మోహన్, శ్రీహరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి నిర్మల్ కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమాలు.

**జన్నారం9మార్చి (తెలంగాణ వీణ )**

ఈనెల 10 నుండి ప్రతి సోమవారం యథావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి కారణంగా గత కొన్ని రోజులుగా రద్దు చేయబడిన ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యల అర్జీలను సమర్పించవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# అఖిల భారత పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో చేనేత మహిళలకు పురస్కారాలు....

**తెలంగాణ వీణ /ఉప్పల్**

మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని అఖిలభారత పద్మశాలి సంఘము ఆధ్వర్యములో చేనేత మహిళలను శాలువాలతో సత్కరించి అవార్డులు ప్రదానం చేసారు. ముఖ్యంగా చౌటుప్పల్ కోయిలగూడెం ప్రాంతానికి చెందిన శ్రీమతి వరకాల రాధాదేవి చేసిన కృషికి అలాగే చేనేత వస్త్రములు అమ్మకములో ముందుండి వినియోగదారులకు, ప్రజలకు చేనేత మగ్గం తో తయారు చేసిన దుస్తులను వారికి వివరించడములో ముందు ఉండి చేనేత వస్త్రాలు ధరించాలాని వారికి వివరించడములో ప్రజలకు అవగాహన కల్పించేవారు. అలాగే హైదరాబాద్ నాంపల్లి ఎక్సబిషన్ గ్రౌండ్ , శిల్పరామం లోనే కాకుండా ఇండియా లోని బొంబాయి, ఢిల్లీ, కల్కత్త అస్సాం లో అదేవిధంగా బయటి దేశాలలలోని అస్ట్రిలియా, మలేషయా లో కూడా ఎగ్జిబిషన్ లో స్టాల్స్ ప్రారంభిచి చేనేత వస్త్రాలు అమ్మకములో ముందుండేవారు ఈ కార్యక్రమములో మహారాష్ట్ర షోలాపూర్ మాజీ మేయర్ కాంచన యానాం వనం సునీత సైంటిస్ట్ డాక్టర్ సురేఖ శ్రీ వైద్యానిపులు అలాగే పద్మశాలి సంఘము అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.



# నాచారం లో చాట్ అడ్డా హొటల్ ను ప్రారంభించిన ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ ఆర్ ఎల్ ఆర్

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం మెయిన్ రోడ్ లో సరస్వతీ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చాట్ అడ్డా హొటల్ ను ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ హొటల్ నిర్వహకులు కె.గిరిజ, సత్యనారాయణ, కృష్ణ మాధురి బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా చలసాని కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, 09 మర్చి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, ఈరోజు తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్ ఎస్ ఆర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన చలాసాని కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కళ్యాణ మండపం నిర్మాణ దాత చలాసాని రాజేంద్ర ప్రసాద్ , స్థానిక మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ కొత్త కుర్మ మంగమ్మ,మాజీ కౌన్సిలర్లు రేవల్లే హరిత యాదగిరి, కాకుమాను సునీల్, కోశిక ఐలయ్య, బొక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కుర్మ శివ కుమార్, గుండ్లపల్లి దన్ రాజ్ గౌడ్, సామ భీమ్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, పూజారి శంకర్ గౌడ్, పరుచూరి రాజాబాబు, ఓర్సు శ్రీనివాస్, పన్నాల మధు సూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# తార్నాక సాహిత్య సంబరాలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం తార్నాకలోని నాగార్జున నగర్ కమ్యునిటీ హాల్లో తార్నాక సాహిత్య సంబరాలను ఘనంగా నిర్వహించారు. దీన్ని ఓయూ మాజీ వీసీ ప్రొఫెసర్ టి. తిరుపతిరావు జ్యోతి ప్రజ్వలన చేసి సాహిత్య సంబరానలు ప్రారంభించారు. రాష్ట్ర రాజధాని నగరంలోనే తొలిసారిగా నిర్వహించిన తార్నాక సాహిత్య సంబరాలు కార్యక్రమంలో ప్రాంతీయ తార్నాక కవులు, రచయితలు, పబ్లిషర్స్ ఇందులో పాల్గొన్నారు. వారు రాసిన పుస్తకాలతో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేయడంలో సాహిత్యం ప్రాముఖ్యత, గొప్పతనాన్ని వివరించారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కొ కానీ మంచి పుస్తకం కొనుక్కో అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ జలంధర్రెడ్డి, ఓం ప్రకాష్, డా. పి. మోహన్రావు, రామ్మోహన్రెడ్డి, టివి రావు. వినోద్రెడ్డి. ధనలక్ష్మీ, రయితలు ఆనందే నాగరాజు, రఘుకుమార్ తదితరులున్నారు.







# షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నూతన కార్యవర్గం

**తెలంగాణవీణ , మల్కాజిగిరి :**

మైనంపల్లి ఫర్ మల్కాజిగిరి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన రాజు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నూతన కార్యవర్గాన్ని అదివారం ఘనంగా సన్మానించారు. సభ్యులుగా ఎన్నికైన మొద్దు రేణుకా అధ్యక్షురాలు తెగుళ్ల ఇందిరా ఉపాధ్యక్షురాలు మరాఠీ , భవానీ ప్రధాన కార్యదర్శి, మొద్దు లలిత కార్యదర్శి, మాధవి కోశాధికారి మరియు ఆశా వర్కర్లు మీనా, బాలమణి, నమృత, ప్రతప, సరిత, హేమలత , అనురాధ లను సన్మానించారు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన రాజు, శ్రీనివాసన్, నాయకులు దాస్, రాజు, మణి, చక్రవర్తి, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన అగాపే ట్రస్ట్

**తెలంగాణ వీణ,చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని గుండమైన చంద్రం లక్ష్మి నిరుపేద కుటుంబానికి చంద్రం తల్లి చనిపోగా అ నిరుపేద కుటుంబాన్ని ఆగాపే ట్రస్ట్ పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించడం జరిగింది ఇటువంటి నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అండగా ఉండడమే ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు ఇందులో పాల్గొన్నవారు నర్రా నవీన్ కుమార్ రాగి ప్రభు జుర్రుస్వామి నర్రా నరేష్ చౌదరి శ్రీనివాస్ గుండమైన రాజు తదితరులు పాల్గొన్నారు







# డాక్టర్ బోదనపు నటరాజ్ కు గురుజ్యోతి జాతీయ అవార్డు 2025

**తెలంగాణ వీణ రాయికల్**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన డా.బోదనపు నటరాజ్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో పదమూడు సంవత్సరాలుగా ఉపన్యాసకులుగా పనిచేస్తూ,ఎందరినో ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దుతున్నందుకు గాను మరియు కళారంగంలో ఇరవై నాలుగు సంవత్సరాల అనుభవంతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని,విద్యార్థుల్లో కళా నైపుణ్యాలను పెంపొందిస్తూ మరియు సామాజిక సేవల్లో పాలుపంచుకుంటూ పలు అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు.ఇలాంటి సేవలను గుర్తించి నటరాజ్ కు గ్లోబల్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు,విజయవాడలో అలంకార్ ఫైవ్ స్టార్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో గురుజ్యోతి జాతీయ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డాక్టర్ విప్పర్తి ఇసాక్ న్యూటన్ పాండు మరియు ప్రోగ్రాం ఆర్గనైజర్ కాసంశెట్టి కృష్ణమూర్తి పాల్గొన్నారు.ఈ అవార్డును అందుకున్న నటరాజ్ ను రష్మీధర తేజ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పీచర వేణుగోపాలరావు, ఉపన్యాసకులు ధనూరి శ్రీనివాస్,అజీజ్,తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్,లక్ష్మీనారాయణ,హాజియా మరియం మరియు తదితర కళాకారులు నటరాజ్ ను అభినందించారు.



# కామ్రేడ్ రాయల రవన్నకు విప్లవ జోహార్లు

## - ప్రతిఘటనోద్యమాలతో ముందుకు తీసుసుకుపోదాం.

## - నందగిరి వెంకటేశ్వర్లు.

**బయ్యారం,తెలంగాణ వీణ , మార్చి 9**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటనో ద్యమ పోరాట సారధి విప్లవదిశాలి కామ్రేడ్ రవన్న రాష్ట్ర కార్యదర్శిగా.కేంద్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలంపని చేస్తూ తుది శ్వాస వరకు అజ్ఞాత జీవితం చేపట్టి ప్రతిఘటనోద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రతిఘటనోద్య మాలను నిర్మించిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ నేడు వెంకట్రాంపురం కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో బయ్యారం ఎస్ డి ఎల్ సి సభ్యులు రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాల్ని పునికి పుచ్చుకొని కామ్రేడ్ చారుముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై పార్టీలో పనిచేస్తూ 1968లో దేశాన్ని అట్టుడికించిన విప్లవోద్యమంలో కొత్త నాయకత్వాన్ని అందించారు.అలా రగిలిన నిప్పురవ్వ కామ్రేడ్ రవన్న చారు ముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై తన డిగ్రీ మూడవ సంవత్సరం చదువును వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడు. అప్పటినుండి కామ్రేడ్ రవన్న.2016 మార్చి 9 న తను తుది శ్వాస వదిలే వరకు 47 సంవత్సరాలు కఠిన కఠోర రహస్య జీవితాన్ని కొనసాగించాడు కామ్రేడ్ రవన్న గోదావరిలోయ గిరిజన రైతాంగ పోరాటానికి సారద్యం వహించాడు.సుదీర్ఘ కాలం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా. కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగాడు రవన్న సిద్ధాంతాన్ని ఆచరణను సమన్వయంతో నడిపించిన గొప్ప నాయకుడు.కామ్రేడ్ రవన్న కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని మాటల్లోనే కాదు ఆచరించి చూపాడు.కామ్రేడ్ రవన్న లక్ష్యసాధన కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్మించడమే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళులర్పించిన వారు అవుతామని పిలుపునిచ్చారు. కామ్రేడ్ రవన్నని స్మరించుకుంటూ ఖమ్మంలో తేదీ: మార్చి 11 ఖమ్మంలో జరుగు ర్యాలీని సభను జయప్రదం చేయాలని విప్లవ శ్రేణులను విప్లవ అభిమానులను కోరుతున్నాం.ఈ సభలో నందగిరి సత్యం.బోల్లం సోమక్క, తూముల నరసింహారావు, వల్లాలబిక్షం,అజ్మీరతేజ,కొండ సాయమ్మ,బచ్చలిరత్న,లక్కం చందర్రావు, కొక్కు లక్ష్మి,నాగిరెడ్డి అమ్మ అక్క. సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎస్ఐ

**తెలంగాణ వీణ వలిగొండ మండలం మార్చి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండమండల పరిధిలోని నాగారం గ్రామం సమీపంలో రాయల్ గ్రీన్ రెస్టారెంట్ ను ఎస్ఐ యుగంధర్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెటర్లు ఎండి సజ్జు, ఎండి మజీద్అలీ మాట్లాడుతూ భువనగిరి, చిట్యాల రహదారిలో నాగారంలో మెయిన్ రోడ్డు ప్రక్కన ఏసీ వసతులతో అన్ని రకాల వంటకాలతో ప్రారంభించామని రంజాన్ స్పెషల్ గా హాలీమ్ తయారు చేయబడుతుందని తెలిపారు. మండల ప్రజలు సద్విని చేసుకోవాలని ఫ్యామిలీకి ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బెలీదే నాగేశ్వర్, పూల నాగయ్య గౌడ్,వంగాల అశోక్ గౌడ్, కళ్లెం మారయ్య, పల్సం రాజు, లింగం తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బయ్యారం,తెలంగాణ వీణ , మార్చి 9.**

బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1972-73 ఎస్ఎస్సీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి వారి గురువులు తిరుమల వెంకటరెడ్డి, పోటు నారాయణ రావు, మోహన చారి లను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు.ఆ తర్వాత ఉపాధ్యాయులను, బయ్యారం ఎమ్ఈఓ దేవేంద్ర చారి లను పూలమాల,శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గురువులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా కూడా తల్లిదండ్రులను,గురువులను మర్చిపోవద్దన్నారు.అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వై.పట్టాభి రామయ్య,వి.సాంబశివరావు,ఆర్ వి.ప్రసాదరావు,కత్తి. ఉమా మహేశ్వర రావు, ఎన్. సాంబశివరావు, వేమిశెట్టి. చంద్ర శేఖర్,సుధారాణి,సరోజిని ,అమృత, బి. రాంబాబు, ఎన్. వెంకటేశ్వర్లు, సిహెచ్.నరోత్తమ రెడ్డి,వన్నం.రామారావు, బాబురావు, కె. వెంకటేశ్వర్లు, జారే.బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# రత్నాల వాగు,ఈదుల వాగు లపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

## - సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి

## కల్లూరి మల్లేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 9**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుబాట సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఈదుల వాగు రత్నాల వాగులను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి పట్టణంలో ఆలేరు ‌ బహదూర్ పేట మధ్యలో రత్నాల వాగు ఈదుల వాగులపై లో లెవెల్ కల్వర్టుల వలన వర్షాకాలంలో ఏ కొంచెం వరద వచ్చినా ఆలేరు నుండి మోటకొండూరు ఇతర మండలాలకు ప్రయాణ నిలిచిపోతుందని వెంటనే ఈదుల వాగు రత్నాల వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని పోరుబాట సందర్భంగా డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ వర్షాకాలం వస్తే జాతీయ రహదారి తప్ప ఇతర మండలాల తో సంబంధాలు లేకుండా వరద దిగ్బంధనంలో పట్టణం ఉంటుందని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్యను పరిష్కరించాలని అన్నారు. అనంతరం పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలు విచ్చించి నిర్మాణం చేపడుతున్న సమీకృత కూరగాయల మార్కెట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనం పెట్టి మార్కెట్ను పూర్తి చేయకపోవడం వల్ల సంవత్సరాల తరబడి ఉన్న కట్టడాలు శిధిలావస్థకు చేరే పరిస్థితి వస్తుందని ఆలేరు పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ను వెంటనే పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న మార్కెట్ పరిసరాలను పరిశీలించి మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడం కొరకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాయకులు మొరిగాడి రమేష్, మోరిగాడి చంద్రశేఖర్,వడ్డేమాన్ బాలరాజు, రాజేష్, మోరిగాడి లక్ష్మణ్,గనగాని రాజు, సాయిని కళ్యాణ్,సకినాల సిద్ధిరాములు, వెంకటేశం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమితులైన

## - గోపలి పవన్ కుమార్

**ఇబ్రహీంపట్నం, 09 మర్చి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమితులైన గోపలి పవన్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన గోపలి పవన్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా గోపలి పవన్ కుమార్ మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. జిల్లాలో, నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నా మీద నమ్మకంతో ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం

**చండూరు మార్చి 8 తెలంగాణ వీణ**



నల్గొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన దక్షిణ కాశీగా పిలవబడే శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ (జాతర) అన్ని ఏర్పాట్లు చేశామని సహాయ కమిషనర్. దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ. కె భాస్కర్ ఒక ప్రకటనలో తెలియజేశారు తేదీ 10-03-2025 సోమవారం నుండి 17-03-2025 సోమవారం వరకు వారం రోజులపాటు కొనసాగుతాయని. తేదీ 12-03-2025 బుధవారం రాత్రి గం 3-26లకు (తెల్లవారితే గురువారం) కళ్యాణము. బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరవుతారని వారు తెలిపారు. ఈ యొక్క రామలింగేశ్వర స్వామి ఆలయం చెంత ఉన్న కోనేరు (గుండం) ఎంతో విశిష్టత ఉన్నది ఎన్ని

కరువు కాటకాలు వచ్చినా గుండంలో ఒక చుక్క నీరు కూడా తగ్గదు పుట్టుగుండంగా భక్తులు భావిస్తారు. పూర్వకాలంలో ఊర్లలో అంటు వ్యాధులు రోగాలు వస్తే ఈ యొక్క గుండం లో నీరు త్రాగినా కాని స్నానం చేసిన కాని రోగాలు నయం అయ్యేవని, పంట పొలాలలో చీడపురుగులు పట్టిన ఇక్కడ నీటిని తీసుకెళ్లి పిచికారి చేసిన పురుగులు మాయమైపోయేవని నానుడి ఇప్పటివరకు కోనేరు లోతు ఎంత ఉందో ఎవరు తెలుసుకోలేకపోయారు. ఇక్కడ దేవుడిని దర్శించుకుంటే కాశి క్షేత్రాన్ని దర్శించుకుంటే ఎంత పుణ్యం వస్తది అంతే పుణ్యం కలుగుతదని భక్తులలో నమ్మకం ఇక్కడకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుంది.

**ఇక్కడి విశిష్టతలు :.**

రెండు గోపురాలు. రెండు గణపతి విగ్రహాలు. రెండు శివలింగాలు

రెండు నందులు . రెండు ధ్వజస్తంబాలు . రెండు కోనేరులు (ఒక్కటి నిర్మించిబడినది)

రెండు ముఖద్వారాలతో భక్తులకు కనువిందు చేసే విధంగా ఇక్కడ ఆలయ నిర్మాణం ఎంతో సర్వాంగ సుందరంగా నిర్మించబడింది.



# ఉద్యమ నాయకునికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

**చండూరు మార్చి 9 తెలంగాణ వీణ**



టిపిసిసి అధికార ప్రతినిధి తెలంగాణ విద్యార్థి, ఉద్యమకారుడు పున్న కైలాస్ నేత గారికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ విద్యార్థి,ఉద్యమకారుడు స్వరాష్ట్ర కోసం అహర్నిశాలు కృషిచేసి తెలంగాణ ప్రజల కోసం అహర్నిశాలు కృషి చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి బాధ్యతలు ఇచ్చి వారి గౌరవానికి తోడ్పడాలని తెలిపారు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు పద్మశాలి సామాజిక వర్గంలో ఆయనను మించిన నాయకుడు మరొకరు లేరని ఆయన తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేశారని అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారని గతంలోనే అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు ఎప్పుడు ఉద్యమాల్లో ఉండే వ్యక్తికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఉంటే చాలా ఆనందకరమైన విషమని అన్నారు...

# మూఢనమ్మకాల నిర్మూలన సంఘం అధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం

**తెలంగాణ వీణ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మార్చి 09**

మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో జి మడుగుల మండలం కుల పాడు గ్రామంలో, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నాయకులు, గ్రామ మహిళలు,పాఠశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారాలు మీద చర్చించడం జరిగింది. మహిళలు సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని చైతన్యంతో జీవించాలని, ప్రతి విషయంలో మహిళ ధైర?్యంగా ముందుండాలని మహిళల హక్కుల పట్ల చైతన్యవంతమైన అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా మూఢనమ్మకాలు నమ్మకూడదని మూఢనమ్మకాల వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని మహిళలు చైతన్యంతో ఉండాలని, మహిళా చైతన్యం వలన తనతో పాటు తన కుటుంబం చైతన్యవంతమైన కుటుంబాన్ని మరల్చడానికి ఎంతో దోహదపడుతుందని కోరుతూ మూఢనమ్మకాల నిర్మూలనలో ప్రజలందరూ భాగం కావాలని విద్యావంతులైన ప్రతి ఒక్కరు వీటిపై అవగాహన కలిగి సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషిచేయులని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం కోరుకుంటుంది.ఈ కార్యక్రమంలో మహనీయుల చిత్రపటాలు, అలాగే మహనీయుల గురించి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి కులపాడు గ్రామ ప్రజలు, మూఢనమ్మకాల నిర్మల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కిల్లో రాంబాబు,జి మాడుగుల మండల అధ్యక్షులు గసాడి ధర్మారావు, జిల్లా కార్యదర్శి మఠం శ్రీహరి, జిల్లా అధికార ప్రతినిధి కోరుకోల గిరి,జిల్లా మహిళా కార్యదర్శి తలమారి వసంత, సంయుక్త కార్యదర్శి ఝూన్సీ రాణి,ఉపాధ్యక్షులు సిద్దు సుబ్రహ్మణ్యం ముంచంగి పుట్టు మండలం,మండల అధ్యక్షులు కిముదు గణేశ్వరరావు.గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్న పడల్,సభ్యులు వీరన్నపడల్ పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిర్భ్యం తేల్చుద్దాం..
జనరల్
సోమవారం 10 మార్చి 2025

# అధికారులే అమ్మానాన్నయ్యారు..

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

బాజా భజంత్రీలు.. మేలా తాళాలు ఒకవైపు.. పెద్ద ఎత్తున అతిథులు.. వేద పండితుల మంత్రోచ్చారణాలు మరోవైపు.. కోలాహలం. సందడే సందడి.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సాయం అందించిన సందర్భం అది. అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం.. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.. ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సధనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆ యువతికి తల్లిదండ్రులు లేరు. అనాథ అయినా ఎలాంటి లోటు రాకుండా అధికారులే అమ్మానాన్న అయ్యారు. తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వర్తించారు జిల్లా కలెక్టర్. ఆమెకు కలెక్టర్, ఎమ్మెల్యే సత్యనారాయణ, అధికారులందరూ పెద్దదిక్కుగా నిలిచారు. ఏ యువతికి కూడా జరగని విధంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేము తోడుగా నిలుస్తామనే భరోసాను కల్పించారు. అనాథలు ఎవరు కూడా ఎవరూ లేరనే బాధ పెట్టుకోవద్దని నిరూపించారు.

వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు లేకపోవడంతో 2017లో పూజ (మౌనిక)ను కరీంనగర్ బాలసదనంలో చేర్పించారు. అక్కడ అధికారులు ఆమెకు చదువు చెప్పించడంతోపాటు ఆలనాపాలన చూశారు. ఇంటర్ తర్వాత ఎంపీహెచ్ డబ్ల్యూ కోర్సు చేసి ఇంటర్న్షిప్ చేస్తుండగా పెద్దపెల్లి జిల్లా మంథనికి చెందిన సాయి తేజతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయం యువతి అధికారులకు చెప్పడంతో .. యువకుడితో మాట్లాడగా పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. కుటుంబసభ్యులు అంగీకరించడంతో మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులు పెళ్లి నిశ్చయించారు.

అధికారులే పెళ్లి పెద్దలుగా మారి అన్ని పనులు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పెళ్లికి వచ్చే అతిథులకు భోజనం ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు.

కలెక్టర్ పమేలా సత్పతి దంపతులను ఆశీర్వదించి.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తాను స్వయంగా రాసిన లెటర్ ను వధూవరులకు అందించారు. అదేవిధంగా మౌనిక వివాహానికి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, జిల్లా యంత్రాంగం, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఎన్జీవో నాయకులు వివిధ శాఖల అధికారులు అందరూ సహాయం అందించారు. అందరూ కలిసి మౌనిక వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేమున్నామనే భరోసా కల్పించారు అధికారులు.

**మౌనికకు వివాహం చేయడం చాలా ఆనందంగా ఉంది.. ఎల్లవేళలా అండగా ఉంటాం.. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

అంగరంగ వైభవంగా
అనాథ యువతి వివాహం

కరీంనగర్ కళాభారతిలో పెళ్లి జరిపించిన
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు
ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..

అతిథులుగా జిల్లా అధికారులు..

అనాథకు వివాహం జరిపించడం

చాలా ఆనందంగా ఉంది..

మౌనికకు ఎల్లవేళలా అండగా ఉంటాం..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

అనాథలకు పెద్దన్న రేవంత్ రెడ్డి..

నిరంతరం తోడుగా ఉంటుంది సర్కార్..

మానకొండూర్ ఎమ్మెల్యే

కవ్వంపల్లి సత్యనారాయణ





అనాథ యువతి మౌనికకు జిల్లా యంత్రాంగం తరఫున తన ఆధ్వర్యంలో వివాహం జరిపించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మౌనికకు ముగ్గురు చెల్లెలు ఉన్నారని, వాళ్లకు అమ్మ నాన్న లేరని కలెక్టర్ తెలిపారు. మౌనిక నర్సింగ్ వరకు చదివి ప్రయోజకురాలుగా మారిందని, ఆమెను మరింత ఉన్నత చదువులు చదివించాలని సాయి తేజ, వారి కుటుంబ సభ్యులకు రిక్వెస్ట్ చేశామని తెలిపారు. మౌనిక చెల్లెలు కూడా బాగా చదివించాలని కోరామని పేర్కొన్నారు. వారు కూడా తమ రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మౌనిక చెల్లెలను బాగా చదివించాలని మౌనికకు సాయి తేజకు చెప్పామని పేర్కొన్నారు. వివాహ వేడుకకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సైతం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు టిఎన్జీవోలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సాయం అందించారని పేర్కొన్నారు. అనాథలు ఎవరూ బాధపడవద్దని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని, ఆపదలో ఉన్న మనిషికి మనిషిగా ప్రేమతో సహాయం చేయడం గొప్పతనం అన్నారు. మౌనిక కుటుంబానికి సైతం నిరంతరం ఉండగా ఉంటామని, అనాథలకు దారి చూపిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.

**అనాథలకు పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నిరంతరం తోడుగా ఉంటుంది సర్కార్.. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

అనాతలకు పెద్దన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అనాథలు ఎవరు లేరని బెంగ పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిరంతరం తోడుగా ఉంటుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక అనాథ యువతికి వివాహం ప్రభుత్వా నిధులు, దాతల సహకారంతో జరిపించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనాథలకు అండగా నిలుస్తాననే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అనాథలు ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నిన్ననే మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి మహిళల సంక్షేమానికి అనేక ప్రణాళికలు పాలసీల రూపొందించాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

# డయాబెటిస్ తో బాధపడుతున్న నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

**ధర్మారం -తెలంగాణ వీణ మార్చి 09**

ధర్మారం మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద పూలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మానస కు ముగ్గురు పిల్లలు. వీరిలో రెండవ సంతానం హరిణి. ప్రస్తుతం 15 సం"లు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతుంది. చదువులో ముందుండే హరిణి కి ఐదవ ఏటనే డయాబెటిస్ వ్యాధి వచ్చింది. రోజూ ఇన్సులిన్ తీసుకోవాల్సిన పరిస్థితి.దీనికి తోడు ఈ మధ్యనే హరిణికి థైరాయిడ్ సమస్య కూడా తోడయింది. ఎదుగుదల సరిగాలేక మూడవ తరగతి అమ్మాయిలా కనిపిస్తుంది. ముందే రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. భర్త కూడా అనారోగ్య సమస్యల వల్ల ఏ పని చేయడని, తన పైనే కుటుంబం అంతా ఆధారపడిందని, పూలమ్మితే వచ్చే డబ్బులు తిండికే సరిపోవని, ఇక హరిణి చికిత్స కు, మందులకు, పిల్లల చదువులకు ఎలా సరిపోతాయని తల్లి మానస కన్నీటి పర్యంతమైంది. ఈ కుటుంబ దీన పరిస్థితి తెలుసుకుని ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో 2002-03 సం"లో పదవ తరగతి చదివిన విద్యార్థి మిత్ర బృందం ఈ కుటుంబానికి 10000 పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మానస సదరు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రావణ్, మహేష్, శ్రీనివాస్,రాజు, తిరుపత



# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ అందజేత

**తెలంగాణ వీణ మార్చి 9 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాడీ ఫ్రీజర్ (శవ పేటిక) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న బాడీ ఫ్రీజర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజల అవసరాలకు అనుగుణంగా అత్యవసర సమయంలో మనిషి మరణిస్తే బాడీ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని, మనసేవే మాధవ సేవా అనే ఆలోచనతో ఇంత చక్కటిని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అలయన్స్ క్లబ్ వారికి అభినందనలు తెలుపుతూ, ఇంకా మునుముందు అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేయాలనీ అన్నారు. అనంతరం అలయన్స్ క్లబ్ సభ్యులకు మెంబర్ షిప్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, అలయన్స్ క్లబ్ ఇల్లంతకుంట అధ్యక్షులు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, పీ. ఆర్.వో బండారి నర్సయ్య, ఎం. రాజు అలయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మార్షల్ ఆర్ట్స్ పాఠశాల స్థాయిలో కంపల్సరీ చేయాలి-సినీ హీరో సుమన్

**తెలంగాణ వీణ/తార్నాక:**

మార్షల్ ఆర్ట్స్ పాఠశాల, కళాశాల స్థాయిలో వారంలో మూడు రోజులపాటు ఓ క్లాస్ (30 నిమిషాలు) నేర్పించేలా కంపల్సరీ చేయాలనీ సినీ హీరో సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి రిక్వెస్ట్ చేశారు. మార్షల్ ఆర్ట్స్ తోనే నేను జీవితంలో సినిమా రంగంలో రాణించాలనీ తెలియజేశారు. ఈ మేరకు తార్నాకలో బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు, మెగా బెల్ట్ అవార్డింగ్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఎన్. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హీరో సుమన్, పోలీసు అధికారులు డిఎస్పి లకావత్ దేవలా నాయక్. జైళ్ల శాఖ సూపరెండెంట్ శివకుమార్ గౌడ్ తదితరులు హాజరై పలువురికి బెల్టులు, సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ను ప్రమోషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను 11 సంవత్సరాల నుంచి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్న తన అనుభవాలను వివరించారు. కరాటేతో మెంటల్ ఆండ్ ఫిజిల్ ఫిట్నెస్, సెల్ఫ్ డిఫెన్స్తో పాటు ధైర్యం, క్యారెక్టర్ నిర్మాణం చేసుకోవచ్చునన్నారు. విద్యతో పాటు క్యారెక్టర్ ఉంటేనే ఉన్నతమైన స్థానాలకు ఎదుగుతామన్నారు. కరాటే మాస్టర్ ఎండకు, చలికి, వర్షానికి జడియ కూడదన్నారు. అవతలి నుంచి నలుగు వ్యక్తులు కొడితే తట్టుకునే శక్తి రావాలి అదే మార్షల్ ఆర్ట్స్. కరాటే ప్రత్యేక అన్నారు... సెక్యూలర్ ఆర్ట్ గేమ్ మార్షల్ ఆర్ట్ అన్నారు. కష్టపడి పెంచిన తమ తల్లిదండ్రుల పేరును చెడగొట్టే డ్రగ్స్ క్కు దూరంగా ఉండాలనీ యువతకు సూచించారు.










# ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

## - రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్

**హుజూర్ నగర్ రూరల్ , మార్చి 9, తెలంగాణ వీణ :**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం హుజుర్ నగర్ టౌన్ హాల్లో జరి గిన ప్రైవేట్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్లకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథ కాలు వర్తింపజే యాలన్నారు. నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గతంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు ఈ విష యం లో ఇవ్వడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమ స్యల పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించి అసోసియేషన్ సభ్యులను సన్మానించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టే నాగమణి యాదవ్, జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, ప్రైవేట్ టీచర్లు శ్రీనివాసచారి, ప్రధాన కృష్ణకుమారి, విజయ్ కుమార్, కవిత, నాగేంద్రబాబు, సునీత, వీరబాబు, కోటేశ్వరి, సరిత, కరుణ, పద్మావతి,నవీన్, వెంకటేశ్వర్లు, రాధిక, కోటేశ్వరి, షబానా, కృష్ణ, భవాని, ప్రశాంతి, హేమలత,శిరీష, నాగ వీర, దివ్య, రుక్సనా, ఉమా మహే శ్వరి, రమణ, శృతి, నాగలక్ష్మి, నవీన్ కుమార్. సోనియా, పుష్ప, వరలక్ష్మి, రాహుల్, వినోద, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన వరి పంటల పరిశీలన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 9**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన రైతు మామిడాల అంజయ్య కు ఐదు ఎకరాల వరి పంటలో రెండు ఎకరాల వరి పంట పూర్తిగా నీరు లేక ఎండిపోవడంతో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి ఆదివారం ఎండిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం 5 ఎకరాలలో భాగంగా రెండు ఎకరాలు ఎండిపోగా మూడు ఎకరాల పొలానికి బావిలో నీళ్లు చుక్క లేకపోవడంతో పక్క గ్రామాల నుండి వాటర్ ట్యాంకు ద్వారా మూడెకరాల పొలానికి నీళ్లు అందిస్తున్న తరుణం చూసి రామచంద్ర రెడ్డి ఆశ్చర్యపడ్డాడు. పది సంవత్సరాల కాలంలో ఏ రైతు కూడా నీళ్లతో ఇబ్బంది పడలేదన్నారు. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ ద్వారా కేసీఆర్ రైతులకు పంటలకు ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామానికి నీళ్లు అందించి రాష్ట్రాన్ని సశ్యామలం చేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినప్పటికీ ఇప్పుడే రైతులకు నీళ్లు ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే ఎండకాలానికి ఎలా అని ముస్లిం జారు. మళ్లీ కెసిఆర్ అధికారంలోకి వస్తానని తెలంగాణ ప్రజల బాధలు తీరుతాయని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. వారు వెంబడి గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, చాడ సురేందర్ రెడ్డి, ఎదునూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



# ఐద్వా-మండల,పట్టణ కమిటీల ఎన్నిక

**తెలంగాణ వీణ వలిగొండ మండలం మార్చి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా వలిగొండ మండల, పట్టణ కమిటీలను శనివారం జరిగిన ఐద్వా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రకటించారు. మండల కమిటీని 19 మందితో, పట్టణ కమిటీని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షురాలుగా కర్నాటి మధ్యారాణి మండల కార్యదర్శిగా బూడిద మణెమ్మ ఉపాధ్యక్షులుగా సిర్పంగి నిర్మల,మెట్టు లక్ష్మమ్మ, భూమి మాధవి, సహాయ కార్యదర్శులుగా దుబ్బ లత, శీలం ఇందిర, గర్దాసు నర్మద మండల కోశాధికారిగా కలుకూరి లక్ష్మమ్మ ల తోపాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా వలిగొండ పట్టణ కమిటీ అధ్యక్షులుగా శీలం ఇందిర, కార్యదర్శుల గర్దాసు నర్మద, ఉపాధ్యక్షులుగా వేముల లలిత, ములుపోజు కవిత,సహాయ కార్యదర్శులుగా కూర మంగమ్మ,అపర్ణ, కోశాధికారిగా ద్యానబోయిన రేణుక లతో పాటు మరో నలుగురు కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు.



# రక్తహీనత తో మరణించిన గిరిజన బాలింత కుటుంబాన్ని కలిసిన హెచ్ఆర్ఎఫ్ బృందం

- మృతి చెందిన బాలింత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.
- పాప సంరక్షణ కోసం ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలి.
- మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు.

**జన్నారం 9 మార్చి (తెలంగాణ వీణ )**

నిర్మల్ జిల్లా కడెం మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన కొలా%శీ% గిరిజన బాలింత మహిళ రక్తహీనత తో శనివారం తెల్లవారుజామున ఉట్నూర్ లో మృతి చెందిన సంఘటన అందరి హృదయాలను కలచివేసిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గిరిజన శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు పేర్కొన్నారు. ఆదివారం మానవ హక్కుల వేదిక నిజ నిర్ధారణ కమిటీ బృందం మృతి చెందిన కొలా%శీ% గిరిజన మహిళ స్వ గ్రామమైన నిర్మల్ జిల్లాలోని కడెం మండల పరిధిలోని మారుమూల అటవీ ప్రాంతంలో గల లోతట్టు గ్రామమైన ఇస్లాంపూర్ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను కలిసి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన బాలింత అయిన శ్రీవిద్య భర్త మాత్రం భగవంతురావు మాట్లాడుతూ తాము ప్రతినెల ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేపిస్తున్నామని, కానీ 7 8 9 నెలలో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేపించలేదని, చివరిగా ప్రసూతి కోసం ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేపించగా బాధితురాలికి ఒక రక్తహీనత ఉందని, వెంటనే నాలుగు బాటిల్ల రక్తం ఎక్కించి ప్రసవం చేశారన్నారు. అనంతరం వైద్యులు శ్రీవిద్యకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నదని, ఆమెను హైదరాబాదులోని ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం చేపించుకోవాలని సూచించగా తమ వద్ద ఆర్థిక స్తోమత లేనందున బాలింత ఆరోగ్యంగా ఉందని ఆలోచించి ఇంటి వద్దనే ఉన్నామని తెలిపారు. శ్రీవిద్య ప్రసవం అయిన 40 రోజుల నుండి ఆరోగ్యం నిలకడగా ఉండి అకస్మాత్తుగా శనివారం తెల్లవారుజామున గుండె సంబంధిత వ్యాధితో మృతి చెందిందని వివరించారు. గిరిజన శాఖ అధికారులు,వైద్యులు తమ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వ వాహనాన్ని చేకూర్చి మెరుగైన వైద్యం కోసంహైదరాబాదులోని ఆసుపత్రులకు తరలించి ఉంటే తన భార్య శ్రీవిద్య, తనకు, తన కుటుంబ సభ్యులకు, జన్మనిచ్చిన పసిపాపకు దూరమయ్యేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు భుజంగరావు మాట్లాడుతూ కొలా %శీ% గిరిజనుల కోసం ప్రత్యేకమైన శాఖ ఉందని, కొలా%శీ% డెవలప్మెంట్ ఆఫీసర్, ఐటీడీఏ పీవో, పి వి టి జి లు అంతరించిపోతున్న కొలా%శీ%గిరిజనుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయన్నారు. ఐటీడీఏ లో ప్రత్యేక వాహనాలు కేటాయించి గిరిజనుల అభివృద్ధి కోసం పివిటిజీలు మారుమూల గ్రామాలలో నివసిస్తున్న గర్భవతుల,బాలింతల,పసి పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ అవి వారి దరి చేరకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నట్లుకళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందని భుజంగరావు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రవేశపెట్టి,గిరిజనులను చైతన్య పరచడానికి ప్రతి మారుమూల గ్రామంలో కళాజాత బృందా లచే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మృతి చెందిన శ్రీవిద్య కన్న పసిపాప పాలన కోసం ప్రభుత్వం పాడి ఆవుని,లేక గేదెను సమకూర్చి పసిపాపకు పాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. శ్రీవిద్య ప్రస్తుతం డిగ్రీ చదువుచూ ఉండేదని, ఆమె భర్త భగవంతురావు కూడా డిగ్రీ వరకు చదువుకొని ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నాడని, ఆయనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబం చిన్నా భిన్న%శీ% కాకుండా ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని, మృతి చెందిన బాలింత ప్రసవించిన పసిపాప ఆలనా పాలన కోసం ఐదు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాచెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి రఘోత్తమ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అమృత రావు, కమిటీ సభ్యులు మేడమురళీధర్, ప్రకాష్



# చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణ వీణ వలిగొండ మండలం మార్చి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని రెడ్లపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీను గౌడ్ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. శ్రీను గౌడ్ వలిగొండ హైస్కూల్ లో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యాభ్యాసం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను వ్యవసాయం చేసేవారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లల చదువు కోసం వలిగొండ హైస్కూల్ టెన్త్ బ్యాచ్ 1999 - 2000 కి చెందిన మిత్రులందరూ కలిసి మొత్తం రూ. 61,000 రూపాయలు ఈ ఆది వారం రోజు న అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ హైస్కూల్ మిత్రులు సయ్యద్ సలీమ్ పాష, ఏడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసుల సంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వడ్డేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, గోపగోని వెంకటెశ్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ హాస్టల్లో మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి.గోపాల్ రావు జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 9**

దీన శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి.గోపాలరావు ఐఏఎస్ 75వ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో ఆదివారం దీన శరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎస్సీల కోసం ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు కలెక్టర్లు కావాలని చాలావరకు కృషి చేసిన మొట్టమొదటి వ్యక్తి,ఎంతోమందిని ఐఏఎస్ చేపించిన వ్యక్తి, దళితుల ఆశాజ్యోతి ఇప్పటికీ ఐఏఎస్ ఐపీఎస్ లకు సహాయ సహకారాలు అందజేస్తున్న గొప్ప వ్యక్తి అని,విద్యావేత్త గోపాల్ రావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సహాయ సహకారాలు అందజేసిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్,శ్రీరాముల లక్ష్మణ్,ఎండి.మాదర్, కే కృష్ణ స్థానిక వార్డెన్ ఆర్.శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మైసమ్మ పండుగ

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి మార్చి 9:**

గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో మాజీ సర్వారం పిఎసిఎస్ చైర్మన్ నట్టే పెద్ద సత్యనారాయణ ఆదిమ్మ గార్ల గృహ దేవత అయిన మైసమ్మ పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు, గరిడేపల్లి మాజీ ఎంపీపీ సుందరి అరుణ జగన్ ,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కల్మల్ చెరువు గ్రామ మాజీ సర్పంచులు ఆందె పద్మమ్మ వెంకయ్య, కుక్కునూరి అంజయ్య, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్గూరి సత్యనారాయణ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పోతురాజు చంద్రయ్య, పెద్ద గౌడ్ బొల్లగాని కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బచ్చలకూరి శ్రీను, బిసి సంఘ నాయకులు నట్టే సైదయ్య, నట్టే నవీన్, గుర్రం సీతారాం రెడ్డి, సీనియర్ నాయకులు బండ్ల వెంక రెడ్డి ,కోళ్ల కనకాల్ రెడ్డి, రామ్ రెడ్డి, యువ నాయకులు భిక్షమ చారి, బిట్టు జానకి రామ్, అనంతరెడ్డి వీరారెడ్డి, బెజ్జం నారాయణదాసు, పరిక లక్ష్మయ్య,బిల్లా కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ వీణ మార్చి 9 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కొమురె లక్ష్మణ్, గుర్రం నరసింహారెడ్డి పల్లె కమలాకర్ రెడ్డి, సుజాత, పల్లె సువర్ణ, గుర్రం సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, గుర్రం సుధాకర్ రెడ్డి, ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు,



GS9 TV
తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుపుతాం..
జనరల్
సోమవారం 10 మార్చి 2025


# రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలి

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 9**

విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కార్యాలయం కామ్రేడ్ చిత్రపటానికి పూల పాలలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా నూడెమ్మక్రసీ డివిజన్ కార్యదర్శి సహదేవ్, అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షు కార్యదర్శులు అడివయ్యా కుమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాజయ్య, బాబు,సీత, సిద్దేశ్వర్, అంజయ్య, కొమురయ్య, కుమారస్వామి, బీరయ్య,మధుసూదన్ రెడ్డి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

## అవమానించిన దుండగులను శిక్షించాలని డిమాండ్

**తెలంగాణ వీణ రాయికల్**

రాయికల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాయికల్ శాఖ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు ఈ సందర్భంగా నాయకులు గుర్రం రత్నాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత మహిళా హక్కుల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చేప్పుల దండేసి జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో అవమానించి యావత్ దళిత జాతి మనోభావాలను మానసికంగా దెబ్బతీసిన దుండగులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు చెలిమెలల మల్లేశం, లింగంపల్లి రాజేష్, బన్న సంజీవ్ మహమ్మద్ ఇంతియాజ్, ఆకు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# వీర మహిళలను సత్కరించిన జనసేన నాయకుడు : ప్రేమకుమార్

**కూకట్పల్లి,మార్చి,09,(తెలంగాణ వీణ)**

కూకట్పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగ కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగ వీర మహిళలతో వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు , టిటిడి బోర్డు మెంబర్ శ్రీ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక , ప్రత్యేక అతిధులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి ,సంపత్ నాయక్, వీర మహిళ శిరీష , హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రిక విచ్చేసి వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు ఇచ్చారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ , మహేందర్ రెడ్డి ఇరువురు యావత్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో వీర మహిళలందరూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ప్రశ్నించాలని , ప్రజలకుఎల్లవేళలు అండగా నిలవాలని , ఆధునిక యుగంలో మహిళలు పురుషునిపై ఆధారపడే అవసరం లేకుండ ముందుకు సాగుతున్నారని , ప్రతి అంశంలోను ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని, పిల్లలను పెంచడంలోను, కుటుంబం నిర్మించడంలో ను , పెద్దల బాగోగులు చూసుకోవడంలోను పాత్ర పోషిస్తున్నారని, మహిళా శక్తి అసాధారణమైనదని ఆమె ఎక్కడ పని చేసినా ఆ ప్రదేశము భోగభాగ్యాలతో వర్ధిల్లుతుందని , మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి రాజకీయరంగాలతో పాటు అన్ని రంగాలలో తగిన అవకాశాలు ఇవ్వాలని మహిళా దినోత్సవ సందర్భంగా భారతదేశ మరియు రాష్ట్రల ప్రభుత్వాలను కోరారు.

ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి ,ముంతాజ్ , స్వప్న , శిరీష , గాలి అనిత , వెంకట లక్ష్మి , మల్లేశ్వరి ,ద్రాక్షయని, పుష్పలత, వీర మహిళలు మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సర్కార్ పాలనను గాలికి వదిలేసింది..!?

**భారతదేశంలో సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ...**

**ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కావడం లేదు..**

**జరిగినఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు...**

**బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం....**

**సైదాపూర్ బిజెపి మండల శాఖ కార్యాలయ ప్రారంభోత్సవంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు వ్యాఖ్యలు...**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కాంగ్రెస్ ప్రభుత్వం పాలను గాలికి వదిలేసిందని, ఏ ఒక్క ప్రభుత్వ పథకం సక్రమంగా అమలు కావడం లేదని , జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టంగా తీర్పునిచ్చారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఆదివారం రోజున సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదాపూర్ మండలం బిజెపికి కంచుకోట లాంటిదని , పార్టీ నాయకుల , కార్యకర్తల సమిష్టి కృషితో లోగడ స్థానిక సంస్థల్లో అనేక విజయాలు నమోదు చేసుకున్న చరిత్ర బిజెపికి ఈ ప్రాంతంలో ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల కోసం పార్టీ శ్రేణులు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమైనన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గ్రామ పాలనవ్యవస్థ కుంటుపడిందన్నారు. పథకాలను అమలు కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఆయన విమర్శించారు. పథకాలన్నింటికీ రేషన్ కార్డు ప్రామాణికమైనప్పుడు రేషన్ కార్డు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను జనవరి 26న ప్రారంభించిన ఇప్పటివరకూ వాటిని ఇవ్వలేకపోయారని, ప్రస్తుతం ఉగాది నుంచి ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలులో గందరగోళం ఉంటుంది. రైతు రుణమాఫీని విడతల వారీగా అమలు చేశారు. కానీ ఇప్పటికీ చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా పరిస్థితి కూడా అంతేనన్నారు . ఈ ప్రక్రియ కూడా జనవరి 26న ప్రారంభించిన ఇప్పటివరకూ 2 ఎకరాలు కలిగిన రైతులకు మాత్రమే డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలుస్తుందన్నారు. మిగతా రైతులకు ఎప్పుడు ఇస్తారో , లేదోనని ఆందోళన రైతులలో ఉందన్నారు. అలాగే తెలంగాణలో బీసీల సంఖ్య 52 శాతం అనే అంచనా ఉంటే, కులగణన తర్వాత ఈ సంఖ్య 42 శాతం అని ప్రభుత్వం తేల్చిందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా హిందూ బీసీలు, మైనార్టీ బీసీలని కుల గనన ద్వారా రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందన్నారు. అసలు కులగననే ఓ పెద్ద బోగస్ ప్రక్రియ అని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం రావాలని అన్ని వర్గాల ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయన్నార4





# జాతీయస్థాయి భారత్ విభూషణ్ అవార్డు అందుకున్న సుధీర్ కుమార్

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 9**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన గంగదారి సుధీర్ కుమార్ కి అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో. జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భారత్ విభూషణ్ అవార్డు - 2025 జాబితాలో తనకు స్థానం దక్కింది. మెరుగైన సమాజం కోసం ఆకలితో అలమటిస్తున్న వారికి అన్న ప్రసాదాలు, పండ్ల పంపిణీ మరియు నిత్యవసర సరుకులు, ఆపదలో ఉన్న నిరుపేదలకు తన వంతు సాయం చేస్తున్న సేవలను గుర్తించి, ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ జాతీయస్థాయి అవార్డు ఫంక్షన్లో మహిళ కార్పొరేషన్ చైర్మన్ బండు శోభారాణి గంగదారి సుధీర్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రంతో పాటు భారత్ విభూషణ్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ శ్రీనివాస రాజు , స్టేట్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి , దైవజ్ఞా శర్మ , అనుపమ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనరూ.




# ఘనంగాపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**గంపలగూడెం. తెలంగాణ వీణ ప్రతినిధి.**

1974-19 75 వ సంవత్సరంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మొత్తం 4%శీ% మంది పైన హాజరైన పూర్వ విద్యార్థులు. ప్రస్తుతం వారు ఎక్కడ నివసిస్తున్నది పిల్లలు ఎంతమంది ,వారి బాగోగులు అన్ని కలిసి పంచుకున్నారు. వారి లో చదువుకున్నప్పటి జరిగిన విశేషాలు, స్నేహాలు , అల్లరి చేష్టలు గుర్తుతెచ్చుకొని పంచుకున్నారు. వారికి గురువైన చారు గుండ్ల. మల్లికార్జున రావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోట. దాసు, ఆర్.ఎం.పి, టీ. పుల్లారావు తోపాటు గంపలగూడెం పరిసర ప్రాంతాల నుంచి అప్పట్లో పాఠశాలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులు ,వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలం తర్వాత కలుసుకొని సంతోషాలను పంచుకున్నారు. అనంతరం కలిసి భోజనం చేశారు.




# సూపర్ మార్కెట్ ప్రారంభం

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 9**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పిఎసిఎస్ గోదాం పక్కన ఎమ్మార్టు 9 సూపర్ మార్కెట్ పి ఎస్ ఎస్ చైర్మన్ మొగలగానీ మల్లేశం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత శ్వ శక్తితో ఎదిగి సంపాదించేందుకు ముందుకు రావాలన్నారు. నిర్వాహకులు సురేష్,సాయినాద్ మంచి ఆలోచనతో ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో వెంకటరెడ్డి, డైరెక్టర్లు, కృష్ణంరాజు, సిద్ధులు, లక్ష్మి, యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతికి వివాహ నిమిత్తం ఆర్థిక చేయూతనంధించిన పద్మశాలి సేవా మరియు యువజన సంఘం

**తెలంగాణ వీణ రాయికల్**

రాయికల్ పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోగ లావణ్య - కీ శే లింగ మూర్తి గారి కుమార్తె వివాహానికి సేవా సంఘ మరియు యువజన సంఘ నాయకులు 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, సామల్ల సతీష్ ప్రధాన కార్యదర్శులు మామిడాల లక్ష్మి నారాయణ, ఆడెపు రాజీవ్ నేత ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ సిరిపురం రఘు, ఎలిగేటి సతీష్, సింగని సతీష్ కోశాధికారులు సిలివేరి నర్సయ్య, బొమ్మకంటి నవీన్ సంయుక్త కార్యదర్శులు అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్, అష్టమ వాడ పెద్దలు, పోపా సభ్యులు, గౌరవ సలహాదరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పెళ్లి కూతురు గెటప్‌లో సమంత

### రెండో పెళ్లికి రెడీ అయిందా?



టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అందంతో ఈ భామ అందరి మనస్సులని కొల్లగొడుతూ ఉంటుంది. సమంత.. నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకొని అతని నుండి విడిపోయి ఇప్పుడు సోలోగా ఉంటుంది. నాగచైతన్యకు విడాకులిచ్చిన తర్వాత మయోసైటిస్ కు గురైన సమంత సినిమాలకు కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే అంత పెద్ద వ్యాధిని కూడా ధైర్యంగా ఎదుర్కొన్న సమంత గెలిచింది. మయోసైటిస్ నుండి కోలుకున్న తర్వాత తిరిగి సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తుంది. హైదరాబాద్ లో నివసించడం కూడా చాలావరకు తగ్గించి ముంబయిలోనే ఎక్కువగా నివసిస్తోంది.ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.ఇదే సమయంలో సమంత చాలాకాలం తర్వాత మా ఇంటి బంగారం సినిమాతో సమంత తెలుగులో రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది..ఈ సినిమాకు సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తుండడం విశేషం..సమంత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనుండటంతో ఆమె అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే సమంత ఎప్పటికప్పుడు తనకి సంబంధించిన క్యూట్ పిక్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా సమంత బ్రైడల్ లుక్ పిక్స్ షేర్ చేసింది. ఈ పిక్స్ నెటిజన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.నార్త్ సైడ్ పెళ్లి కూతురి మాదిరిగా కనిపిస్తున్న సమంతని చూసి ఈ అమ్మడు రెండో పెళ్లి చేసుకోబోతుందా, అందుకే ఇలాంటి హింట్ ఇచ్చిందా అని ముచ్చటించుకుంటున్నారు. ఏది ఏమైన సమంత క్యూట్ లుక్స్ ప్రతి ఒక్కరి మనసులని దోచుకుంటున్నాయి. బాలీవుడ్ దర్శకుడు బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో సమంత రిలేషన్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నా దీనిపై క్లారిటీ రావడం లేదు. ఇటీవల వీరిద్దరు కలిసి చెట్టాపట్టాలు వేస్తున్నారు. మరి కొద్ది నెలలోనే వీరు పెళ్లి చేసుకోనున్నారనే టాక్ నడుస్తుంది.

## ‘విశ్వంభర’ సెట్‌లో శ్రీలీలకి స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన చిరంజీవి

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీ విశ్వంభర. అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా కోసం మెగా అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది.ఇదిలావుంటే శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వంభర సెట్‌లో నటి శ్రీలీల సందడి చేసింది. వుమెన్స్ డే సందర్భంగా విశ్వంభర సెట్స్‌కి వచ్చిన శ్రీలీలను చిరు సత్కరించడంతో పాటు వెండి వర్ణంలో ఉన్న శంఖాన్ని ప్రత్యేక కానుకగా అందించారు. ఇక ఈ విషయాన్ని తెలియాజేస్తూ.. శ్రీలీల సోషల్ మీడియా వేదికగా ఫొటోలు పంచుకుంది. విత్ ఓజీ.. వెండితెరపై మనం ఎంతగానో ఇష్టపడే మన శంకర్‌దాదా ఎంబీబీఎస్. మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ప్రత్యేక బహుమతి. మీ శుభాకాంక్షలకు కృతజ్ఞతలు. రుచికరమైన విందును ఏర్పాటు చేసినందుకు థాంక్స్ అని రాసుకోచ్చింది.

## ఎస్,ఎస్,ఎం,బి 29 షూటింగ్ నుంచి మహేశ్ బాబు వీడియో లీక్



దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఈ సినిమా వస్తుండటంతో పాటు మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించబోతున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిషాలో శరవేగంగా జరుపుకుంటుంది. అయితే ఈ షూటింగ్‌కి సంబంధించి ఒక వీడియో ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. మహేశ్ బాబు నడుచుకుంటూ వచ్చి వీల్ చైర్‌లో ఉన్న అతడిముందు మోకాలిపై ఉన్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే వీడియో లీక్ అవ్వడంపై రాజమౌళి సీరియస్ అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి ఎటువంటి లీక్‌లు నటులు బయటపెట్టవద్దని అగ్రిమెంట్ తీసుకున్న రాజమౌళి ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది.



## అర్జున్ సన్నాఫ్ వైజయంతి

కల్యాణ్‌రామ్ నటిస్తున్న తాజా చిత్రానికి ‘అర్జున్ సన్నాఫ్ వైజయంతి’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. మండుతున్న జ్వాలల మధ్య నడిచి వస్తున్న కల్యాణ్‌రామ్, విజయశాంతి పాత్రలు కథలోని ఇంటెన్సిటీని ప్రజెంట్ చేసేలా ఉన్నాయి.‘యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఇప్పటికే టాకీ పార్ట్ పూర్తయింది. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం’ అని చిత్రబృందం పేర్కొంది. సోహైల్‌ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, రచన-దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి.

## జటాధరలో సోనాక్షి సిన్హా



తెలుగు సినిమా పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటుతున్నది. దీంతో ఇతర భాషల్లోని అగ్ర తారలు సైతం తెలుగు చిత్రాల్లో నటించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. దీపికా పడుకోన్, అనన్యపాండే, జాన్వీకపూర్ వంటి తారలు ఇప్పటికే తెలుగులో ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడీ వరుసలో సోనాక్షి సిన్హా చేరింది. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ‘జటాధర’ చిత్రంతో ఆమె తెలుగులో అరంగేట్రం చేస్తున్నది. సుధీర్‌బాబు హీరోగా వెంకట్ కల్యాణ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతున్నది.శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా సోనాక్షి సిన్హా లుక్‌ను విడుదల చేశారు. యాక్షన్, ఆధ్యాత్మిక, అతీంద్రియ అంశాల కలబోతగా ఓ సరికొత్త ప్రపంచం నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని, విజువల్ ఎఫెక్ట్స్ అబ్బురపరుస్తాయని, ఈ నెల 10 నుంచి సోనాక్షి సిన్హా షూటింగ్‌లో జాయిన్ అవుతారని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ పతాకంపై ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రేరణ అరోరా, అరుణ అగర్వాల్, శివిన్ నారంగ్ నిర్మిస్తున్నారు.



## విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన్ తో హిట్ కొడతాడా..

### కథ వింటే మాత్రం పూనకాలే..!

టాలీవుడ్ యంగ్ హీరోలలో విజయ్ దేవరకొండకి ప్రత్యేక శైలి ఉంటుంది. ఆయన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ అంతా ప్రత్యేకంగా ఉంటుంది. పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, గీత గోవిందం లాంటి సినిమాలతో విజయ్‌కు లవర్ బాయ్ ఇమేజ్ దక్కింది. అయితే మంచి టాలెంట్ ఉన్న ఈ హీరో సక్సెస్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల వరుస ఫ్లాపులు వస్తున్నా కూడా మాస్ ఇమేజ్ కోసం ఎంతో కష్టపడుతున్నాడు. డియర్ కామ్రేడ్, లైగర్ లాంటి సినిమాలతో యాక్షన్ ట్రై చేసిన అక్కడ కూడా విజయ్‌ని అదృష్టం వరించలేదు. అలా అని తనకి కలిసొచ్చిన జానర్ ఖుషీ చేసిన అది అంతంత మాత్రమే ఆడింది.ఇప్పుడు విజయ్ మాస్ ఆడియన్స్ కోసం మంచి కథలు ఎంపిక చేసుకుంటున్నాడు. సెట్స్‌పై ఉన్న కింగ్ డమ్ ప్యాన్ ఇండియన్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో రగ్డ్ లుక్‌లో కనిపిస్తున్నారు విజయ్ దేవరకొండ. ఈ సినిమా కోసం కెరీర్‌లో ఫస్ట్ టైమ్ పోలీస్‌గా నటిస్తున్నారు రౌడీ బాయ్. దీని తర్వాత రాహుల్ సంక్రీత్యన్‌తోనూ పీరియడ్ యాక్షన్ డ్రామా చేస్తున్నారు విజయ్.మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కూడా కమిటయ్యారు విజయ్ దేవరకొండ. దీనికి రౌడీ జనార్ధన్ అనే టైటిల్ ఖరారు చేశారు..

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written